ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Thursday, May 13, 2010 6: 22 hrs IST





ప్రవాస భారతీయ చిన్నారులకు...

# సూపర్ సింగర్ యూఎస్ఏ-2010




ఉత్తర అమెరికా: ఉత్తర అమెరికాలోని అన్ని పట్టణాల్లో ప్రవాస భారతీయ చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంగీత విలువల్ని పరిచయం చేయడానికి సూపర్ సింగర్ యూఎస్ఏ-2010 అనే కార్యక్రమానికి నిర్వహించడానికి 'స్పందన' సంస్థ ముందుకొచ్చింది. "సింగ్ ఎ సాంగ్ అండ్ సపోర్ట్ ఎ స్టూడెంట్" అనే నినాదంతో సేవా కార్యక్రమం ద్వారా సేకరించిన మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 4వేల మంది ప్రతిభ గల నిరుపేద విద్యార్థులకు ప్రతిభ- 2010 ప్రాజెక్ట్ ద్వారా అందజేయచేయడానికి సంస్థ ప్రతినిధులు ప్రణాళిక రూపొందించారు. ప్రముఖ సంగీత కళాకారులైన పార్థసారధి, మల్లికార్జున్‌ల పర్యవేక్షణలో 2 వారాల పాటు శిక్షణ ఇప్పించి పోటీలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రాంతీయంగా జరిగిన సంగీత విభావరిలో ప్రథమ స్థానం పొందిన కళాకారులకు 'స్పందన సూపర్ సింగర్ - ప్రాంతీయ టైటిల్'ను బహుకరిస్తారు. మొదటి అయిదు స్థానాల్లో నిలిచిన వారిని జాతీయ స్థాయిలో జరిగే స్పందన సూపర్ సింగర్ యూఎస్ఏ-2010 మెగా ఫైనల్ పోటీకి అర్హులుగా ప్రకటిస్తారు. జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి స్పందన సూపర్ సింగర్ యూఎస్ఏ-2010 టైటిల్ అందజేయడంతో, పాటు స్పందన ఫౌండేషన్ ప్రత్యేకంగా రూపొందిస్తున్న మ్యూజిక్ ఆల్బంలో పాడే అవకాశం కల్పిస్తారు. మరిన్ని వివరాలకు www.spandanasupersinger.com ద్వారా సంప్రదించాలని కోరారు. sss@spandana.org కి మెయిల్ చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు.

|| PREVIOUS||NEXT|| BACK || TOP ||

Simply SMS Eenadu to 57333 and get your favorite EENADU on your mobile for free
ఈనాడు The heart and soul of Andhra Pradesh
for more details call: 9908131399

Print This Page

TeluguMarriages.Com
55K Profiles

STORIES

కేసీఆర్... ఖబడ్దార్
మా తాత బ్రిటీష్ పాలన బాగుండేదనేవారు
శ్రీకృష్ణ కమిటీతో తెలంగాణ రాదు
అవసరమైతే పాదయాత్ర:చిరు
ఏ పాత్రకైనా సిద్ధం:బాలకృష్ణ
ప్రభుత్వంపై ఒత్తిడితెస్తా: జగన్
కోహ్లీకి మరణదండన
వేపచెట్టు కింద.. మట్టిగట్టు పైన
కడప జిలాకు వైఎస్ పేరు

DISTRICTS NEWS

ఆదిలాబాద్
అనంతపురం
చిత్తూరు
కడప
తూర్పుగోదావరి
గుంటూరు
హైదరాబాద్
కరీంనగర్
ఖమ్మం
కృష్ణ
కర్నూలు
మహబూబ్‌నగర్
మెదక్
నల్గొండ
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
నిజామాబాద్
ప్రకాశం
రంగారెడ్డి
శ్రీకాకుళం
విజయనగరం
విజయవాడ
విశాఖపట్నం
వరంగల్
పశ్చిమగోదావరి

OTHER STATES

ఢిల్లీ
కర్ణాటక
మహారాష్ట్ర
ఒరిస్సా
తమిళనాడు

Cartoon Archives